భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

20, అక్టోబర్ 2025, సోమవారం | భారత్ సమాచార్

# కానిస్టేబుల్ హత్య కేసు.. నిందితుడు రియాజ్ ఎన్‌కౌంటర్




**భారత్ సమాచార్, నిజామాబాద్ జిల్లా:** సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రధాన నిందితుడు రియాజ్ సోమవారం ఉదయం ఎన్‌కౌంటర్‌లో మృతి చెందాడు. నిజామాబాద్ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో అతడు తప్పించుకునే ప్రయత్నం చేశాడు. ఈ నేపథ్యంలో అతన్ని అడ్డుకున్న పోలీసులపై దాడికి యత్నించడంతో, ఆత్మరక్షణలో భాగంగా పోలీసులు కాల్పులు జరిపారు. రియాజ్‌ను ఆదివారం అరెస్ట్ చేసిన పోలీసులు, గతంలో ఆసిఫ్ అనే వ్యక్తిపై దాడి కేసులోనూ అతడిని విచారిస్తున్నారు. ఘర్షణలో రియాజ్‌కు గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించారు. ఘటనపై డీజీపీ శివధర్ రెడ్డి స్పందిస్తూ.. “ఆత్మరక్షణలో కాల్పులు తప్పవని” తెలిపారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.

© 2025 Bharath Samachar